సంగారెడ్డి
నమస్తే తెలంగాణ
శుక్రవారం 18 ఏప్రిల్ 2025
FRIDAY, APRIL 18, 2025

# సంక్షేమ పథకాల ఘనత బీఆర్‌ఎస్‌దే..

- బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి
- సన్నాహక సహావేశంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నాగల్‌గిద్ద, ఏప్రిల్ 17 : పదేండ్లలో రాష్ట్రంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి కనిసిస్తున్న దని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాల నలో చేసిందేమిలేదని మాజీ ఎమ్మెల్యే భూపా ల్‌రెడ్డి అన్నారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభ సన్నాహక సమావేశం ఏర్పాటు గురించి మండల కేం ద్రంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. హామీలు అమలు చేయడంలో ప్రభు త్వం పూర్తిగా విఫలమైందన్నారు. గెలుపోట ములతో సంబంధం లేకుండా బీఆర్‌ఎస్ పేద లకు అండంగా నిలుస్తుందన్నారు. వరంగల్ సభకు మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి పోరా ట పటిమను చాటా లన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పండరి, మాజీ ఎంపీటీ సీ నందుపాటిల్, తాజా మాజీ స ర్పంచ్ లు, వా ర్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

**నిజాంపేట్‌లో..**

నిజాంపేట్, ఏప్రిల్ 17: ఈనెల 27న జరుగబోయే బీఆర్‌ఎస్ బహిరంగ సభ గురించి పార్టీ కార్యకర్తలతో నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భుపా ల్‌రెడ్డి గురువారం మండల కేంద్రమైన నిజాం పేట్‌లో సమావేశమై ముఖ్య నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మాజీ జడ్పీ టీసీ నర్సింహారెడ్డి, మాజీవైస్ ఎంపీపీలు సాయిరెడ్డి, అంజిరెడ్డి, రైతు సమన్వయ సమి తి అధ్యక్షుడు దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ,మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు పాలొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో బీజేపీ నేతల చేరిక**

కంగ్టి, ఏప్రిల్ 17 : ఈనెల 27న వరంగల్ జిలా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్‌ఎస్ 25వ వార్షి కోత్సవ సభను ప్రతిఒక్క బీఆర్‌ఎస్ కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం కంగ్టి మండలం తడ్క ల్‌లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మా జీ ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీ నాయకులు సిద్ధంగిర్గ మాజీ సర్పంచ్ సిద్ధుపాటిల్, చాప్టా(కె) మాజీ సర్పంచ్ బసప్పతో పాటు ప్రకాశ్, రాజేందర్ బీఆర్‌ఎస్‌లో చేరారు. మా జీ జడ్పీటీసీ ఆంజనేయులు, మాజీ ఎంపీ పీ వెంకట్‌రెడ్డి, నాయకులు సంజీవ్‌పాటిల్, కృష్ణ ముదిరాజ్, పవన్‌పాటిల్, అంబాజీరావు, మాణిక్‌రెడ్డి, సాయిలు, కురుమ జ్ఞానేశ్వర్ తది తరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బీజేపీ నేతలు



## దొడ్డురకం ధాన్యానికీ బోనస్ ఇవ్వాలి

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



కందిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కంది, ఏప్రిల్ 17 : రైంతాంగం పండిం చిన దొడ్డురకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభా కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురు వారం కంది, ఇంద్రకరణ్ గ్రామాల్లో పీఏసీ ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను టీజీ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటా లుకు అదనంగా రూ.500 ఇస్తామని ప్రకటిం చిందని, ప్రకటించిన విధంగానే దొడ్డురకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రైతు భరో సా పథకాన్ని వర్తింపజేయాలన్నారు. కార్యక్ర మంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నరహరిరెడ్డి, బీఆర్‌ఎస్ కంది మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నాయ కులు శంకర్‌గౌడ్, తహసీల్దార్ ఆశాజ్యోతి, కాంగ్రెస్ నాయకులు రాంచందర్ నాయక్, మోతిలాల్, రఘు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కొండాపూర్, ఏప్రిల్17 : అభివృద్ధి ప్రదాత, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హనుమ కొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే రజతోత్సవ భారీ సభను విజయవంతం చేయాలి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. గురువారం కొండాపూర్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సభ విజయ వంతంతో పాటు ఎన్నికలకు సంబంధించిన విషయాలపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యచ రణ దిశానిర్దేశం చేస్తారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీఆర్‌ఎస్ సిద్ధంగా ఉందని, బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాడినికి ప్రజలు కూ డా సిద్ధంగా ఉన్నారన్నారు. మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ మా ణిక్యం, మండలాధ్యక్షుడు మ్యాకం విఠ ల్, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు పాం డు రంగం, శ్రీధర్‌రెడ్డి, రుక్మోద్దీన్, రాంచందర్, పటోళ్ల మల్లేశం, షఫీ, జలీల్, రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

సదాశివపేట/కొండాపూర్, ఏప్రిల్ 17 : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి– 2025 చట్టంపై టీజీఐఐసీ చైర్మన్ పర్సన్ నిర్మలారెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో భూ భారతి –2025 చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. అనంతరం భూ భారతి చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాలను ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధవి, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, తహసీల్దార్ సర స్వతి, ఎంపీడీవో లక్ష్మి, రైతు సంఘాల నాయ కులు, రైతులు పాల్గొన్నారు.

**సౌండ్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన**

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 17 : సమా జంలో అందరూ సమానంగా జీవించాల న్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం స్థానిక జిల్లా గ్రంథాలయ ఆవరణలో సౌండ్ లైబ్రరీ నిర్మా ణానికి కలెక్టర్ శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శారీరకంగా దివ్యాంగులుగా ఉన్నవారు కూడా మిగతా వారితో సమానం గా విద్య, సమాచారాన్ని పొందడానికి హక్కు కలిగి ఉన్నారని వివరించారు. కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి, డిప్యూటీ ఇంజినీర్ దీపక్, డీసీపీవో రత్నం సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్రల్ జైల్ నుంచి హెచ్‌సీయూ విద్యార్థి విడుదల



విడుదలైన రోహిత్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థి సంఘ నాయకులు

కంది, ఏప్రిల్ 17 : హెచ్‌సీయూ భూము ల ఆందోళనలో అరెస్టయిన ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయ కుడు రోహిత్ కుమార్ గురువారం బెయిల్‌పై కంది సెంట్రల్ జైల్ నుంచి విడుదలయ్యాడు. హెచ్ సీయూ ఏబీవీసీ నాయకులు, సంగా రెడ్డి బీజేవైఎం నాయకులు జైల్ వద్ద రోహిత్‌కుమార్‌కు స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరన్నారు. కార్యక్రమంలో అనిల్, ఆకాశ్, రాజు, నరేన్, ప్రవీణ్, ప్రశాంత్, గిరీశ్ పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హత్నూర, ఏప్రిల్ 17 : హత్నూర మండ లం సికింద్లాపూర్, గుండ్లమాచునూర్ గ్రామా లకు చెందిన పలువురికి గురువారం సీఎంఆ ర్‌ఎఫ్ చెక్కులను బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. నాయకులు మానిక్‌రెడ్డి, గోవ ర్ధన్‌రెడ్డి, వినయ్, నర్సింహారెడ్డి, యాదగిరి, వీరేందర్, శ్రీనివాస్, శ్రీహరి, భిక్షపతి తదిత రులు పాల్గొన్నారు.

## ఎండు గంజాయి పట్టివేత



ఎండు గంజాయి తరలిస్తున్న నలుగురిని రిమాండ్‌కు తరలిస్తున్న ఎస్సై రాజేశ్ నాయక్

మునిపల్లి,ఏప్రిల్ 17 : గుట్టుచప్పుడు కాకుండా 130 గ్రాముల ఎండు గంజా యిని తరలిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ముని పల్లి ఎస్సై రాజెశ్ నాయక్ తెలిపారు. గురు వారం మండలంలోని బుధేరా పోలీస్ స్టేషన్లో స్థానిక విలేకర్లతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేశ్ నాయక్ మాట్లాడుతూ జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్‌కు ఎండు గంజాయి తరలిస్నున్నట్లు సమాచారం రావడంతో మండలంలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. నలు గురు వ్యక్తులు ఎండు గంజాయిని తరలిస్తు న్నట్లు గుర్తించి వారిని రిమాండ్‌కు తరలిం చినట్లు తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరి రిమాండ్

మునిపల్లి,ఏప్రిల్ 17 : పోలీస్ అధికారుల కండ్లు కప్పి గంజాయి తరలించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు మునిపల్లి ఎస్సై రాజేశ్ నాయక్ తెలిపారు. గురువారం మండ లంలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాదారులపై అనుమానం వచ్చి వాహ నాలు తనిఖీ చేసే క్రమంలో 110 గ్రాములు ఎండు గంజాయి లభించింది. అదుపులోకి తీసుకొని విచారించగా కార్ణాటకలోని బీదర్ ప్రాంతాంలోని ఇరానీ గల్లిలో కొనుగోలు చేసి హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్లు తున్నట్లు తెలిపారు. శంకర్‌పల్లికి చెందిన రియాజ్ పాషా ,రేహాన్‌గా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. సిబ్బందిని కొండాపూర్ సీఐ వెం కటేశం అభినందించారు.

## హరితహారం చెట్లపై గొడ్డలి వేటు



హైద్లాపూర్‌లో నరికిన హరితహారం చెట్లు

మునిపల్లి, ఏప్రిల్ 17 : బీఆర్‌ఎస్ ప్రభు త్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణకు హరితహారంలో భాగంగా గ్రామాల్లో నాటిన మొక్కలకు మం డలంలో రక్షణ కరువైంది. మండలంలోని హైద్లాపూ ర్‌లో హరితహారంలో నాటిన మొ క్కలు నేడు పెద్దగా పెరిగి చల్లని నీడను ఇస్తున్న పట్టించుకోకపోడమే గాక, ప్రభుత్వ స్థలం అని తెలిసినప్పటికీ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చెట్లను నరికివేస్తూ ప్రభుత్వ స్థలాన్ని (ప్లాట్‌గా తయారు చేసేందుకు)ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. హరితహారం మొక్క లను నరికి మొక్కల స్థలంలో ఇండ్లు కట్టుకు నేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తిపై స్థానిక పం చాయతీ కార్యదర్శి మునిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని హైద్లాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు స్పం దించి హైద్లాపూర్‌లో మొక్కలు నరికి ప్రభు త్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని స్థానికులు కోరుతున్నారు.

## భద్రతా ప్రమాణాలు పాటించాలి



బహుమతులు అందజేస్తున్న ప్రవీణ్ కుమార్

జిన్నారం, ఏప్రిల్ 17 :ప్రతిక్షణం ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటించిన ప్పుడే ప్రమాదాలను నివారించగలమని డి ప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని ఆపిటోరియా యూ నిట్ 2 పరిశ్రమలో నిర్వహించిన 54వ భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. వారోత్సవాల సందర్భంగా కార్మికు లకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు డి ప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ బహుమతులు అందజేశారు. పరి శ్రమ ప్రతినిధి శ్రీధర్ సూరత్, భద్రత విభాగం ప్రెసిడెంట్ తపస్ షా, పరిశ్రమ ప్రతి నిధులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 23 మేకలు మృతి

ఝరాసంగం, ఏప్రిల్ 17 : ఝరాసంగం మండల కేంద్రంతో పాటు మేదపల్లి, కుప్పా నగర్, ఈదులపల్లి గ్రామాల్లో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదు రుగాలులతో కూడిన వర్షం కురిసి బీభత్సం సృష్టించింది. ప్యారవరం, మేదపల్లి గ్రామా లకు వెళ్లే రహదారిపై చెట్లు కూలడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. ఈదుగా లులకు ఇంటిపైకప్పు రేకులు ఎగిరిపోయా యి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి నేలపై పడ్డాయి. కుప్పానగర్ గ్రామా శివా రులో పిచ్చకుంట్ల బాలయ్య అనే వ్యక్తికి చెందిన 23 మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయి. సుమారు రూ. 3లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశా డు. తహసీల్దార్ తిరుమల రావు, ఎస్సై నరే శ్, ఆర్ఐ రామరావు సంఘటనా స్థలా నికి వెళ్లి పరిశీలించారు.




ఝరాసంగం లో నేలకొరిగిన విద్యుత్ స్తంభం



మేదపల్లికి వెళ్లేదారిలో రోడ్డుపై కూలిన చెట్టు

## జ్యోతిరావ్ పూలే పార్కును అభివృద్ధి చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న కార్యదర్శి బీరయ్య యాదవ్

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 17 : పట్టణం లోని 34వ వార్డులోని బాలాజీనగర్ వెంచ ర్‌లో గల మాహాత్మా జ్యోతిరావు పూలే పా ర్కులో అభివృద్ధి పనులు చేయాలని కోరు తూ గురువారం బీసీ సంక్షేమ శాఖ జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ ఆధ్వ ర్యంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. అయ్యప్ప కాలనీ, బా లాజీనగర్, రెవెన్యూ కాలనీ, ఆహ్మద్ నగర్ కాలనీవాసులు వినియోగించుకుంటున్నార ని, వెంటనే పార్కులో కనీస మౌలిక వసతు లను కల్పించి అభివృద్ధి చేయాలని వెల్ల డించారు.

## డంపింగ్‌యార్డు అనుమతులు ఉపసంహరించుకోవాలి

గుమ్మడిదల, ఏప్రిల్ 17 : ప్యారానగర్ డంపింగ్‌యార్డు వద్దని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తహసీల్దార్‌కు వినతి పత్రాలు సమర్పించడం వల్ల రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులు ఉపసంహరించుకోవాలని బీఆ ర్‌ఎస్ రాష్ట్ర యువనేత యావన్నగారి సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ సమీ పంలో జీహెచ్‌ఎంసీతో ఏర్పాటు చేయనున్న డంపింగ్‌యార్డు (ఎంఎస్‌డబ్ల్యూ)పై రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభ్యంతరాలను తెలియజే యాలని 15 రోజుల గడువు ఇవ్వడంతో చివరి రోజు మం డలంలోని అన్ని గ్రామాల ప్రజలు డంపింగ్‌యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా తహసీల్దార్ పరమేశమ్‌కు తమ అర్జీలను అందజేశారు. ఇందులో భాగంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ రాష్ట్ర యువనేత యావ న్నగారి సంతోష్‌రెడ్డి, నాయకులు కొత్తపల్లి మల్లేశ్ గౌడ్, గడ్డం గోవర్ధన్‌రెడ్డితో పాటు తహసీల్దార్‌కు డంపింగ్‌యార్డు వద్దని వినతి పత్రాలను అందజేశారు. గురువారం చివరి రోజు కావడంతో బొంతపల్లి, దోమడుగు, అన్నారం, గుమ్మడిదల, మంభాపూర్, ప్యారానగర్, కొత్తపల్లి, రాంరెడ్డిబావి, వీరారె డ్డిపల్లి, కానుకుంట తదితర గ్రామాల ప్రజలు తమ అభ్యంతరాలను తహసీల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో డంపిం గ్‌యార్డు వద్దని వినతి పత్రాలను అందజే శారు. రిలే నిరాహారదీక్షలు 72వ రోజుకు చేరుకున్నాయి.



వినతి పత్రాన్ని అందజేస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర యువనేత యావన్నగారి సంతోష్‌రెడ్డి

## బహిరంగసభకు భారీగా తరలివెళ్దాం..



చలో వరంగల్ వాల్ పోస్టర్‌ని ఆవిష్కరిస్తున్న పటాన్‌చెరు ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 17 : బీఆర్ ఎస్ పార్టీ వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించ బోయే రజతోత్సవ భారీ బహిరంగ సభకు పటాన్‌చెరు నుంచి భారీ సంఖ్యలో తరలివె ళ్లాలని బీఆర్‌ఎస్ పార్టీ పటాన్‌చెరు నియోజ కవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణు లకు పిలుపునిచ్చారు. గురువారం ఆర్సీపురం డివిజన్‌లోని ఆయన నివాసంలో జిన్నారం మండల పరిధిలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. 19న జిన్నారం మండలం పులిగిల్ల ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించబోయే సమావేశం గురించి చర్చించారు. అనంతరం చలో వ రంగల్ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరిం చారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు వెంక టేశంగౌడ్, మండలాధ్యక్షుడు రాజేశ్ తదిత రులు పాల్గొన్నారు.

**ఆదర్శ్ రెడ్డికి సన్మానం**

జిన్నారం, ఏప్రిల్ 17 : పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జిగా ఇటీ వల నియమితులైన ఆదర్శ్ రెడ్డిని జిన్నారం మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం రామచంద్రాపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర యు వత నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎం పీటీసీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఆదర్శ రెడ్డిని సన్మా నించారు. కార్యక్రమంలో జిన్నారం మం డలాధ్యక్షుడు రాజేశ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, నీలం మోహన్, మంద రమేశ్, బండి శ్రీకాంత్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, శ్రీధర్ గౌ డ్, రాఘవేందర్ రెడ్డి, గోపి గౌడ్, ఎండీ పా షా, నిఖిల్ గౌడ్, కార్యకర్తలు, నేతలు పాల్గొ న్నారు.

## 19న బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

జిన్నారం, ఏప్రిల్ 17 : జిన్నారం మండ లంతోపాటు, బొల్లారం మున్సిపల్ బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఈ నెల 19న మండలంలోని గడ్డపోతారం మున్సిపల్ పులిగిల్ల ఫంక్షన్ హాల్లో నిర్వహిం చనున్నట్లు బీఆర్‌ఎస్ రాష్ట్ర యువత నాయ కులు వెంకటేశం గౌడ్, పార్టీ మండలాధ్య క్షుడు రాజేశ్ తెలిపారు. ఈ మేరకు గురు వారం రామచంద్రాపురంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డితో ప్రత్యేకంగా సమాలో చనలు చేశారు. సభకు భారీగా తరలివెళ్లి విజ యవంతం చేసేలా ముఖ్య కార్యకర్తల సమా వేశంలో దిశానిర్దేశం చేస్తామన్నారు. నాయ కులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శివరాజ్, ఖదీర్, శ్రీనివాస్ గౌ డ్, భీమ్రావు, మంద ర మేశ్, శ్రీకాంత్ గౌడ్, శాంత వర్మ రెడ్డి, రాఘ వేందర్ రెడ్డి, బ్రహ్మేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మచ్నూర్ గ్రామంలోని 9,10 వార్డు ల్లో వారం రోజులుగా తాగునీటి సమస్య నెలకొంది. సింగిల్ ఫేజ్ మోటర్ కాలిపో యింది. సమస్యను పరిష్కరించాలని గు రువారం కాలి బిందెలతో మహిళలు నిర సన తెలిపారు. -ఝరాసంగం, ఏప్రిల్ 17

## పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పరిశ్రమ జీఎం రాజశేఖర్‌రెడ్డి

జిన్నారం, ఏప్రిల్ 17 : జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపా లిటీ పరిధిలోని చెట్ల పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్యాన్ పూర్ సిస్టం పరిశ్రమ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఉపాధ్యాయు లతో కలిసి పరిశ్రమ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ జీఎం రాజశేఖర్ రెడ్డి మా ట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఉద్దే శంతో రూ.3 లక్షల వ్యయంతో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. పరిశ్రమ హెచ్ ఆర్ రాజ్ కు మార్, ప్రతినిధులు సంగమేశ్వ రన్, ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు షాకీర్ హుస్సేన్, శ్యాంసుందర్, సుభాస్కర్, వేణు బాబు, జగదీశ్, కాశీనాథ్, శేఖర్, విద్యార్థు లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విష ఆహారం తిని మూడు ఆవులు మృతి

హత్నూర, ఏప్రిల్ 17 : విష ఆహారం తిని మూడు పాడిఆవులు మృతిచెందిన ఘటన హత్నూర మండలం గుండ్లమాచునూర్‌లో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికిచెం దిన రైతు మన్నె సత్తయ్య పాడిఆవులు పెంచుతూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నాడు. రోజువారీ మాదిరిగా బుధవారం గ్రామశివారులో పశువులను మేతకుతీసుకె ల్లాడు. చెరువు సమీపంలో పోచమ్మ ఆల యంవద్ద వారం రోజులక్రితం ఓసినీ పరి శ్రమ షూటింగ్ నిర్వహించి అక్కడ అమ్మవా రికి నైవేద్యం సమర్పించేందుకు అన్నంతో రతిపోసి సన్నివేశాన్ని చిత్రీకరించారు. అనం తరం అన్నాన్ని అక్కడేవదిలి వెల్లిపోవడంతో వారంరోజులుగా నిలువవున్న అన్నం కుల్లిపో యిఉండగా పాడి పశువులు అన్నాన్ని తిన్నట్లు బాధితుడు తెలిపారు. గురువారం తెల్లవారు చూసేసరికి మూడు పాడి ఆవులు మృతిచెందగా, మరో రెండు అస్వస్థతకు గురై నట్లు తెలిపారు. మృతిచెందిన పాడి ఆవులు రూ.3లక్షలు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు. పాడిఆ వుల మృతికి కారణమైన సినీపరిశ్రమ ప్రతిని ధులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలి

రాయికోడ్, ఏప్రిల్ 17 : కర్చల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధి లోని గ్రామాల్లో ఉన్న విద్యార్థులను తప్పకుండా తమ పాఠశాలలోనే చది వించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు కోరారు. గురు వారం గ్రామస్తులు ఉపాధిహామీ పనులకు వెళ్లగా వారికి అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు చేసిన ప్రత్యేక కృషికి గ్రామస్తులందరూ అభినందనలు తెలిపారు.

### ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 17: ఉమ్మడి మెదక్ జిల్లాలో ఓపెన్ స్కూల్ విధానంలో ప్రవేశం పొందిన అభ్యాకులకు ఈ నెల 20 నుంచి 26 వరకు థియరీ, 26 నుంచి మే 3 వరకు ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

### విద్యార్థులకు దంత పరీక్షలు

పటాన్‌చెరు, ఏప్రిల్ 17 : రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్రదర్ హుడ్‌డేని గురువారం గీతం డీమ్డ్ విశ్వవి ద్యాలయం విద్యార్థి విభాగం చరైవేతి నిర్వ హించింది. పటాన్‌చెరు మండలం రుద్రా రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గీతం చరైవేతి ఆధ్వర్యంలో ఔట్‌రిచ్ కార్యక్ర మంలో భాగంగా దంత పరీక్షలు నిర్వహిం చారు. గీతం విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం

గుమ్మడిదల, ఏప్రిల్ 17 : బాధిత కు టుంబాలకు బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్థిక సాయమందించి అండగా నిలిచారు. గురు వారం మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్‌ఎస్ బీసీసెల్ మండల మాజీ అధ్యక్షుడు తొలి చుక్కరాంచందర్ బుధవారం అనారోగ్యం తో మృతి చెందాడు. విషయం తెలుసు కున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి అంత్యక్రియల కోసం ఆర్థికసా యమందించారు. ఇటీవల నాగరాజు అనే యువకుడు మృతి చెందగా, బాధిత కుటుం బానికి గోవర్ధన్‌రెడ్డి సజీఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయమందించారు.


### ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి

నిజాంపేట్, ఏప్రిల్ 17 : ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్తుండగా ప్రమాదవశాత్తూ అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి చెందిన సంఘటన నిజాంపేట్‌లో చోటు చేసుకుంది. సంగా రెడ్డి జిల్లా మండల కేంద్రమైన నిజాంపేట్ పరిధిలో గడ్డమీది అశోక్ (35)ట్రాక్టర్‌లో ధాన్యంలోడుతో గురువారం నిజాంపేట్ కొనుగోలు కేంద్రానికి తీసుకు వెళ్తుండగా కొనుగోలు కేంద్రం సమీపంలో అదుపు తప్పి బోల్తా పడటంతో ట్రాక్టర్‌పై ఉన్న సూ ర్న లక్ష్మయ్య, సూర్న బాల్‌రాజ్‌లకు గా యాలు కాగా ట్రాక్టర్ నడుపుతున్న అశోక్ అక్కడికక్కడే మృతిచెందాడని స్థానికులు తెలిపారు. మృ తుడి భార్య ఇచ్చిన ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై మొగులయ్య తెలిపారు.

### రికార్డుల తనిఖీ

గుమ్మడిదల, ఏప్రిల్ 17 : మండల పరి షత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి రికార్డులను తని ఖీ చేశారు. గురువారం గుమ్మడిదల మండ లంలోని మండల పరిషత్ కార్యాలయానికి సంగారెడ్డి జిల్లా ముఖ్యకార్యనిర్వాహణ అధికారి జానకిరెడ్డి సందర్శించారు. ఈసం దర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల పరిధిలో జరుగు తున్న అభివృద్ధి, జరగబోతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఎంపీడీవో ఉమా దేవి, అధికారులు ఉన్నారు.

### శుభాకాంక్షలు



తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జగన్‌ను గురువారం హై కోర్టులో తెలంగాణ హై కోర్టు న్యాయవాది, మునిపల్లి మండల బీఆ ర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మంతు రి శశికుమార్ కలిసి శుభాకాంక్షలు తెలి పారు. న్యాయవాదులు చంద్రశేఖర్, జొ న్నాడ రామ్ ప్రసాద్ ఉన్నారు.

-మునిపల్లి, ఏప్రిల్ 17

### వ్యక్తి అదృశ్యం



బల్లెపు సంగయ్య (ఫైల్)

జహీరాబాద్, ఏప్రిల్ 17 : దైవదర్శనానికి వెళ్తొస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన ఓ వ్యక్తి ఆదృశ్యమైన సంఘటన జహీరాబాద్ మండలం లోని జాడీమల్కాపూ ర్‌లో చోటు చేసుకుంది. జహీరాబాద్ రూరల్ ఎస్సై ప్రభాకర్‌రావు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బల్లెపు సంగయ్య (34) ఈ నెల ఒకటిన తిరుపతికి దైవదర్శనం నిమిత్తం వెళ్తొస్తానని ఇంట్లో చెప్పిన జహీరాబాద్ నుంచి వికారా బాద్‌కు ట్రైన్‌లో వెళ్లారు. అక్కడి నుంచి తిరుపతికి వెళ్తున్నా ని చెప్పిన ఆయన తిరిగి రాలేదు. భార్య స్వప్న గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యా దు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పే ర్కొన్నారు. అచూకీ తెలిస్తే ఫోన్ నంబర్ 8712656764, 87126 61847లకు సమాచారాన్ని అందించాలని సూచిం చారు.

### పాఠశాల విద్యా క్యాలెండర్ ఆవిష్కరణ

కంది, ఏప్రిల్ 17 : కంది లక్ష్మీనగర్ ప్రా థమిక పాఠశాల విద్యా విధానం, చేపడుతు న్న కార్యక్రమాలను వివరిస్తూ ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను గురువారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఎంఈవో జోగప్ప, ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి, వెంకటరాజయ్య, లీలావతి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వనజ, టీపీటీ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, మండ లాధ్యక్షుడు సిద్ధేశ్వర్, ఉపాధ్యాయులు శ్రీని వాస్, విష్ణు, ఖమ్‌రొద్దీన్, దాతలు కాశీనా థ్, సురేశ్ నాయక్ పాల్గొన్నారు.